భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ
కరీంనగర్ జిల్లా, తెలంగాణ
ఇందిర భవన్, పద్మనగర్
కరీంనగర్-505 001

Indian National Congress Party
Karimnagar Dist., Telangana
Indira Bhavan, Padmanagar
KARIMNAGAR-505 001

తేది. 18-01-2018.

**శ్రీయుత గౌరవనీయులైన చైర్మెన్ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రన మండలి, హైదరాబాద్**

**విషయము:** **తెలంగాణ రాష్ట్ర ఉత్తర మండల విద్యుత్ పంపిణీ సంస్థ 2018-19 వార్షిక ఆదాయ వ్యయాల ఆవశ్యకత మరియు క్రాఫ్ సబ్సిడి సర్ చార్జెస్ పై - తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి వారు నిర్వహించే బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కొరకు సవివరమైన నోట్, ప్రజాభిప్రాయసేకరణలో మాట్లాడటానికి అవకాశం కల్పించుటకై విజ్ఞప్తి.**

**అయ్యా!**

పై విషయాన్ని పురస్కరించుకొని తమరికి మనవి చేయునది ఇది కదా! తెలంగాణ రాష్ట్ర ఉత్తర మండల విద్యుత్ పంపిణీ సంస్థ 2018-19 వార్షిక ఆదాయ వ్యయాల ఆవశ్యకత మరియు క్రాఫ్ సబ్సిడి సర్ చార్జెస్ పై ఫిబ్రవరి 13 న కామారెడ్డి జిల్లా కేంద్రములో నిర్వహించే బహిరంగ ప్రజాభిప్రాయసేకరణలో ఈ క్రింది అంశాలను ప్రస్తావించడానికి అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాము.

1) దేశవ్యాప్తంగా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెరిగి ఉత్తర, దక్షిణ భారతదేశాల మధ్య గ్రిడ్ అనుసంధానమైన ఈ సమయంలో విద్యుత్ చార్జీలను పెంచకుండా వార్షిక ఆదాయవ్యయ ప్రతిపాదనలను TSNPDCL సమర్పించియున్నది.
2) విద్యుత్ చార్జీల పెంపు లేకపోవడం సమర్థనీయమైనప్పటికీ TSNPDCL తన అంతర్గత సామర్థ్యాన్ని మెరుగుపరచుకొని సిబ్బంది, సేవలలో వినియోగదారి తత్వాన్ని మెరుగు పరుచుకొని పోటీ ప్రపంచములో ఓపెన్ అక్సెస్ విధానము ద్వారా విద్యుత్ కొనుగోల్లకు అనుమతించాలని ప్రభుత్వరంగ సంస్థలే డిమాండ్ చేస్తుండటం గమనార్హం.
3) గతంలో TSNPDCL, GENCO లు చేసుకున్న విద్యుత్ కొనుగోళ్ళ ఒప్పందాలు చట్టపరిధిలో సమీక్షించుకునే అవకాశాలు ఉన్న ఎడల ఉత్పత్తి సంస్థల నుండి తక్కువ ధరకు విద్యుత్ కొనుగోలుకు ప్రయత్నించాలని డిమాండ్ చేస్తున్నాము.
4) వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ కారణంగా విద్యుత్ దుబార కాకుండా అవసరమైన మేరకు రైతులను సంపదించి వారికి కావలసిన మేరకే విద్యుత్ సరఫరా చేయడం కారణంగా సంస్థకు భారం తగ్గుతుంది.
5) విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా మరింత సమర్థవంతంగా విద్యుత్ తీగల నిర్వహణను చేపట్టలి.
6) పంట పొలాలకు, వన్యప్రాణులకు అక్రమంగా విద్యుత్ తీగలు అమర్చి ప్రాణ నష్టం, పశువుల నష్టానికి కారణం అవుతున్న వ్యక్తులపై NPDCL సంస్థ చట్టప్రకారం కఠిన వైఖరి అవలంభించాలని ఈ విషయములో పోలీస్ శాఖతో సమన్వయాన్ని మెరుగు పరచుకోవాలి.
7) విద్యుత్ వినియోగదారులందరికి సామూహిక భీమ వర్తింపజేయాలి.

**కృతజ్ఞతలతో...**

**భవదీయ**

**శశిభూషణ్ కాచె,**
**జిల్లా అధికార ప్రతినిధి,**
**కరీంనగర్ ఉమ్మడి జిల్లా,**
**ఇంటి నెం. 8-55, నడివీధి,మంథని,**
**పెద్దపల్లి జిల్లా-505184,**
**సెల్ నెం. 9440087990**

**దీని ప్రతి:**
**శ్రీయుత చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ TSNPDCL వరంగల్,**